# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

VC NEWS

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ బుధవారం 21 జనవరి 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 150

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# మేడారం జాతరకు

## ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

**మహిళలకు ఉచిత ప్రయాణం యధాతథం**

**51 కేంద్రాల నుంచి 4వేల బస్సులు**

**రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

హైదరాబాద్: మేడారం జాతరకు రాష్ట్రంలోని 51 కేంద్రాల నుంచి 4వేల బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేశామని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మేడారానికి వెళ్లే మహిళలకు సైతం ఉచిత ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. రవాణా శాఖ నుంచి 10, 441 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో ఆర్టీసీ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకు ఆర్టీసీ సన్నద్ధతపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఆర్టీసీ ఈడీలు, ఆర్ఎంలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. మేడారం విధుల్లో 7వేల మంది డ్రైవర్లు - 18 మంది కండక్టర్లు, 800 మంది సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 28వ తేదీ నుంచి 1వ తేదీ వరకు స్పెషల్ బస్సులు నడుపుతామని చెప్పుకొచ్చారు. మేడారం వెళ్లేటప్పుడు బస్సులు నిండుతాయని... వచ్చేటప్పుడు ఖాళీగా బస్సులు వస్తాయని తెలిపారు. వన్ వేలో బస్సులు ఖాళీగా వెళ్తాయి కాబట్టి... రెగ్యులర్ ఛార్జీల కంటే 50శాతం అదనపు ఛార్జీలు వసూలు చేస్తారని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో 20 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా వేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మేడారంలో 50ఎకరాల్లో వెయ్యి బస్సులు నిలిపేలా తాత్కాలిక బస్ షెల్టర్స్‌ను ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు . నిమిషానికి నాలుగు బస్సులు వెళ్లేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. బస్ షెల్టర్ల వద్ద 9 కిలోమీటర్ల మేర 50 క్యూ లైన్స్ ఏర్పాటు చేశామని అన్నారు. బస్టాండ్స్‌లో క్లోజ్డ్ సర్క్యూట్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. వీటిని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# కాలుష్య రహితం.. పర్యావరణ హితం

**దేశంలోనే తొలి నెట్ జీరో గ్రీన్ ఫీల్డ్ నగరంగా ఫ్యూచర్ సిటీ**

**ఏఐ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, వినోద రంగాలకు ప్రత్యేక జోన్లు**

**ఇప్పటికే మరుబెని, సెమ్ కార్ప్‌ల భాగస్వామ్యం**

**యూఏఈ మంత్రికి వివరించిన సీఎం.. కలిసి పనిచేస్తామన్న అల్‌మార్రీ**

**పలు సంస్థల ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి భేటీ**

**యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీపై సౌదీ సంస్థ 'ఎక్స్‌పర్టైజ్' ఆసక్తి**



**ఏఐ రంగంలో తెలంగాణతో రాయల్ ఫిలిప్స్ భాగస్వామ్యం వివిధ రంగాల్లో కలిసి పనిచేసేందుకు గూగుల్ సంసిద్ధత తెలంగాణతో భాగస్వామ్యానికి గూగుల్ ఆసక్తి సీఎం రేవంత్ రెడ్డితో గూగుల్ ఏపీఏసీ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా భేటీ ట్రాఫిక్, సైబర్ సెక్యూరిటీ, స్టార్టప్‌లు, వ్యవసాయం, క్లైమేట్ చేంజ్ రంగాల్లో సహకారం**

హైదరాబాద్: ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ సంస్థ వివిధ రంగాల్లో తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చింది. వ్యవసాయం, వాతావరణ మార్పు, పట్టణ కాలుష్య సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకుంటామని తెలిపింది. ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ సెక్యూరిటీ, వ్యవసాయం, స్టార్టప్‌లలో భాగస్వామ్యం పంచుకునేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గూగుల్ ఆసియా పసిఫిక్ ఏరియా (ఏపీఏసీ) ప్రెసిడెంట్ సంజయ్ గుప్తాతో సమావేశమయ్యారు. ప్రధానంగా వాతావరణంలో పెను మార్పులు, వ్యవసాయంపై దాని ప్రభావం, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న కాలుష్యం వంటి సమస్యల పరిష్కారాలపై సమగ్రంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి నమూనాను వివరించారు. కోర్ హైదరాబాద్ సిటీని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలను వివరించారు. ట్రాఫిక్ కంట్రోల్, సైబర్ సెక్యూరిటీ, స్టార్టప్ ఇన్నోవేషన్‌కు మరింత మద్దతు వంటి రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. తొలి గూగుల్ ఫర్ స్టార్టప్స్ హబ్‌ను హైదరాబాద్లో ఏర్పాటు చేసినందుకు గూగుల్ బృందానికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ రంగంలో ఎరువుల అతిగా వినియోగం వల్ల ఏర్పడుతున్న సమస్యలు, రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరంపై ఈ సమావేశంలో ప్రతినిధుల బృందం చర్చించింది. సమస్యల పరిష్కారానికి, సమస్యలు తలెత్తకుండా నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

గూగుల్ ఏపీఏసీ ప్రెసిడెంట్ శ్రీ సంజయ్ గుప్తా మాట్లాడుతూ, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ సెక్యూరిటీ, వ్యవసాయం, స్టార్టప్‌లు మరియు వాతావరణ మార్పు అంశాల్లో తెలంగాణకు పూర్తి స్థాయిలో మద్దతు అందించేందుకు గూగుల్ సిద్ధంగా ఉందని తెలిపారు. సీఎంతో పాటు సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విస్తృత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, బీఎఫ్ఎస్ఐ స్కిల్లింగ్, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలాతో భాగస్వామ్యం, ఏఐ పాఠ్యాంశాల అమలును ప్రధానంగా ప్రస్తావించారు. ప్రభుత్వం పాఠశాలలకు ఉచిత విద్యుత్ సరఫరా, టీ-ఫైబర్ ద్వారా హైస్పీడ్ ఇంటర్నెట్ అందిస్తుందని వివరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో పాటు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



2లో..

# సిట్టు..లట్టు..పొట్టుకు భయపడం

**సిట్ ఎన్నిసార్లు పిలిచినా వెళ్తాం**

**ఫోన్ ట్యాపింగ్‌లో నిరాధార ఆరోపణలు**

**సింగరేణి వ్యవహారంతో దృష్టి మరల్చే కుట్ర**

**దాదాపు 7 గంటలపాటు ప్రశ్నించిన సిట్**

**మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు**

# ఫోన్ ట్యాపింగ్ దోషులకు శిక్ష తప్పదు

**చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికే డ్రామాలు**

**కెటిఆర్, హరీష్ రావుల తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్**

కామారెడ్డి: ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎంతటి వారున్నా శిక్ష తప్పదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఎవరున్నా విచారణ జరుగుతుందని అన్నారు. ఈ కేసుపై ఆయన స్పందించారు. సిట్ విచారణపై హరీశ్ రావు, కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ మండిపడ్డారు. చేసిన తప్పు కప్పిపుచ్చుకునేందుకు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలోనే ఫోన్ ట్యాపింగ్ కేసు అతిపెద్ద నేరమని వ్యాఖ్యానించారు. టెలిగ్రాఫ్ చట్టానికి తూట్లు పొడుస్తూ తమ ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు. తన ఫోన్, షబ్బీర్ అలీ సహా చాలామంది ఫోన్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో మహేష్ గౌడ్ పర్యటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలపై రాజకీయ వేధింపులకు పాల్పడే ఉద్దేశం సీఎం రేవంత్ రెడ్డికి లేదని ఆయన స్పష్టం చేశారు. ఇంకోసారి ఇలాంటివి జరగకుండా చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలిపారు. అలాగే బీజేపీపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. రాముడి, హిందు దేవుళ్ల పేరుతో బీజేపీ రాజకీయం చేస్తోందని.. ఎక్కడ ఎన్నికలు వచ్చిన అక్కడ హిందు, ముస్లింలకు బీజేపీ గొడవలు పెడుతుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు.



# సింగరేణి అవినీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది సమాన వాటా

**దానిని ఎటిఎంలా వాడుకున్న రెండు పార్టీలు**

**నైనీ బ్లాక్ వివాదం మీడియాలో వచ్చిన తరవాతే రద్దు**

**ఈ వ్యవహారంపై సిబిఐ విచారణ చేయించాలి**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు డిమాండ్**




2లో..

# చలాన్ల వసూళ్ల కోసం వేధించవద్దు

ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్: వాహన చలాన్లపై వాహనదారులను వేధింపులకు గురి చేయవద్దని ట్రాఫిక్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్ల కోసం వాహనదారులను బలవంతం చేయవద్దని తేల్చి చెప్పింది. వాహనాల తాళాలు లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదంది. స్వచ్ఛందంగా చెల్లిస్తేనే చలాన్లు వసూలు చేయాలని, లేకపోతే నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కాగా.. గత సంవత్సరం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రూ.239.37 కోట్ల చలాన్లు విధించారు. ఇందులో వాహనాలను ఆపి ట్రాఫిక్ పోలీసులు విధించిన చలాన్లు 10,27,335 ఉండగా, ఈ-చలాన్లు 25,93,152 ఉన్నాయి. ఈ రెండు రకాల చలాన్ల మొత్తం విలువ రూ. 239.37 కోట్లు అని వార్షిక నివేదిక ద్వారా వెల్లడైంది. కొద్దిరోజుల క్రితం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా అరైవ్-అలైవ్ పేరుతో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.



# భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి తోడ్పాటు

**బిజెపి కొత్త సారథిగా నితిన్ నబిన్ సిన్హా**

**పార్టీ కార్యాయలంలో అధ్యక్ష బాధ్యతలు స్వీకరణ**

**హాజరైన ప్రధాని మోడీ, నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్, గడ్కరీ**

**సామాన్య కార్యకర్తకు అత్యున్నత స్థానానికి ఎదగడం బిజెపిలోనే సాధ్యం**

**వివిధ అంశాలపై నితిన్ భావోద్వేగ ప్రసంగం**

**నా బాస్ నితిన్ నబిన్ అంటూ మోడీ చమత్కారం**

'అది నేను నేషనల్ జనరల్ సెక్రటరీగా ఉన్న సమయం. అప్పుడు మీరు(ప్రధాని మోదీ) సభావన మిషన్ ప్రోగ్రామ్ సందర్భంగా ప్రతీ ఒక్కరి కష్టాలను అడిగి తెలుసుకోవటం చూశాను. ఆ ప్రోగ్రామ్ తర్వాత మేము మీ గ్రీన్ రూములో మిమ్మల్ని కలిశాము. గుజరాత్ నుంచి చాలా మంది ఆ ప్రోగ్రామ్‌కు ఎందుకు వస్తున్నారో భావోద్వేగపూరితంగా మీరు మాకు వివరించారు.




2లో..

# ప్రశాంతంగా ముగిసిన టెట్ పరీక్షలు

## 30న కీ విడుదల చేయనున్నట్లు వెల్లడి

**హైదరాబాద్:**తెలంగాణలో టెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి.. జనవరి 3న ప్రారంభమైన టెట్ పరీక్షలు జనవరి 20 వరకు జరిగాయి. ఈ సందర్భంగా టెట్ కన్వీనర్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు . రాష్ట్రవ్యాప్తంగా టెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని.. జనవరి 30న టెట్ పేర్క్షలకు సంబందించిన కీ విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈసారి టెట్ పరీక్షకు మొత్తం 82.09 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు ప్రకటించారు టెట్ కన్వీనర్. టెట్ పేపర్-1, 2లకు కలిపి మొత్తం రెండు లక్షల 38 వేల మంది దరఖాస్తు చేసుకోగా..82.9 శాతం మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు.



# యూరియా యాప్ పై కేంద్రం ప్రశంసలు



2లో..

**ఖరీఫ్ కల్లా అన్ని జిల్లాలలో యాప్ సేవలు అమలు**

**సేంద్రియ, ఆర్గానిక్ వ్యవసాయాలు చేసేలా రైతులను ప్రోత్సహించాలి**

**ఆర్గానిక్ పంటలకు సర్టిఫికేషన్ ఇచ్చేలా త్వరలో సర్టిఫికేషన్ యాప్**

**అన్ని కమిటీలలో రైతుల ప్రాతినిధ్యం ఉండేలా చూడాలి**

**అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల ఆదేశం**

సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్గానిక్ పంటలు పండిస్తున్నప్పటికి, మార్కెట్లో నకిలీ ఆర్గానిక్ లేబుల్లతో నకిలీ ఉత్పత్తులు చలామణీ అవుతున్నందున నిజమైన ఆర్గానిక్ పంటలు పండించే రైతులకు నష్టం చేకూరుతుందని మంత్రిగారు అన్నారు. ఇందుకోసం వ్యవసాయశాఖ ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇచ్చే విధంగా ఒక యాప్ తీసుకురానుందని అన్నారు. ఈ యాప్ ద్వారా కొనుగోలుదారు తాను కొనబోయే ఉత్పత్తి ఎక్కడ, ఏ రైతు, ఎలా పండించాడో తెలుసుకుంటాడని అన్నారు.

వేగుచుక్క

# భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి తోడ్పాటు

న్యూఢిల్లీ: భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నితిన్ నబీన్ సిన్హా మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మోదీ సమక్షంలో కమల దళపతిగా నితిన్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ తదితరులు హాజరయ్యారు. నితిన్ నబీన్ ఎన్నికైనట్లు పత్రాన్ని డాక్టర్ కె.లక్ష్మణ్ అందచేశారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి ఆయన పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. భారత్ మాతాకీ జై అంటూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టిన ఆయన.. 'ముందుగా మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఒక సాధారణ కార్యకర్తనైన నన్ను పార్టీలోనే అత్యంత ఉన్నతమైన పదవికి చేరేలా చేశారు. నేను మీకు తలవంచి నమస్కరిస్తున్నాను' అని అన్నారు.జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా.. ప్రధాని మోదీపై ప్రశంసల జల్లులు కురిపించారు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ నిరంతరంగా దేశం కోసం పాటుపడుతున్న తీరును సాధారణ కార్యకర్తలమైన తాము గమనిస్తూనే ఉన్నామన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'అది నేను నేషనల్ జనరల్ సెక్రటరీగా ఉన్న సమయం. అప్పుడు మీరు(ప్రధాని మోదీ) సభావన మిషన్ ప్రోగ్రామ్ సందర్భంగా ప్రతీ ఒక్కరి కష్టాలను అడిగి తెలుసుకోవటం చూశాను. ఆ ప్రోగ్రామ్ తర్వాత మేము మీ గ్రీన్ రూములో మిమ్మల్ని కలిశాము. గుజరాత్ నుంచి చాలా మంది ఆ ప్రోగ్రామ్‌కు ఎందుకు వస్తున్నారో భావోద్వేగపూరితంగా మీరు మాకు వివరించారు. ప్రజల ఎమోషన్స్‌తో కనెక్ట్ అయ్యే వారే గొప్ప నాయకులు అవుతారని నాకు అప్పుడు అర్థమయింది' అని చెప్పారు. సందర్భంగా నితిన్ నబీన్ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమిళనాడు ప్రభుత్వం తిరుప్పరన్కుండ్రం కొండపై కార్తీగై దీపం పండుగ జరగకుండా ఆపడాన్ని ఆయన తప్పుబట్టారు. సోమనాథ్, రామ సేతు, ఇతర చిహ్నాల గురించి మాట్లాడితే ప్రతిపక్ష పార్టీలు అసహనానికి గురవుతాయని అన్నారు. రామసేతు లేదు అనే వారికి, కార్తీగై దీపం పండుగను అడ్డుకునే వారికి భారత రాజకీయాల్లో చోటులేదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నితిన్ నబీన్‌ను ప్రశంసించారు. ఇప్పుడు నబీన్ తనకు బాస్ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. నబీన్ తనకు బాస్ అని, తాను సాధారణ పార్టీ కార్యకర్త అని వ్యాఖ్యానించారు. 'భాజపాలో సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు కాగలరు. భాజపాలో నిర్ణయాలు, ఎంపిక అన్నీ.. ప్రజాస్వామ్యయుతంగానే ఉంటాయి. దేశసేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. గతంలో ఆడ్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించాం. అందరి కృషితోనే మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగింది. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంది. భాజపా కార్యకర్తను అనిపించుకోవడమే నాకు గర్వకారణం. భాజపాలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతిఒక్క కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారతాయి.. లక్ష్యం మారదు. నాయకత్వం మారినా.. మన గమ్యం మారదు. భాజపా చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని మోదీ అన్నారు.

45 ఏళ్ల నితిన్ నబీన్ కమల దళపతిగా నిన్న ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. పార్టీ చరిత్రలోనే చిన్న వయసులో జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఘనతను ఆయన సాధించారు. ఉమ్మడి బిహార్ నుంచి పార్టీ అధ్యక్ష స్థాయికి చేరిన తొలినేతగా నబీన్ నిలిచారు. ప్రమాణ కార్యక్రమానికి పలు రాష్ట్రాల నేతలు, ఎంపిలు, కేంద్రమంత్రులు హాజరయ్యారు.

## యూరియా యాప్ పై కేంద్రం ప్రశంసలు

హైదరాబాద్:రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా యాప్ ను కేంద్ర ఫెర్టిలైజర్ శాఖ అభినందించిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. వచ్చే ఖరీఫ్ కల్లా ఈ యాప్ ను రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి తేవాలని అన్నారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, కో-ఆపరేషన్ మరియు హార్టికల్చర్ శాఖల పురోగతిపై వ్యవసాయశాఖ సెక్రటరి మరియు ఆయా శాఖల డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం మరియు తెలంగాణ విజన్ 2047 కార్యాచరణ ప్రణాళికలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలు రైతులకు పూర్తిస్థాయిలో చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్గానిక్ పంటలు పండిస్తున్నప్పటికి, మార్కెట్లో నకిలీ ఆర్గానిక్ లేబుల్లతో నకిలీ ఉత్పత్తులు చలామణీ అవుతున్నందున నిజమైన ఆర్గానిక్ పంటలు పండించే రైతులకు నష్టం చేకూరుతుందని మంత్రిగారు అన్నారు. ఇందుకోసం వ్యవసాయశాఖ ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇచ్చే విధంగా ఒక యాప్ తీసుకురానుందని అన్నారు. ఈ యాప్ ద్వారా కొనుగోలుదారు తాను కొనబోయే ఉత్పత్తి ఎక్కడ, ఏ రైతు, ఎలా పండించాడో తెలుసుకుంటాడని అన్నారు. అదేవిధంగా అగ్రివర్సిటీలలోని ఖాళీ ప్రదేశాలలో ఆర్గానికి పంటలు పండించి, అక్కడే స్టాల్స్ పెట్టి అమ్మినట్లైతే రైతులు ఆర్గానిక్ పంటలవైపు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు.

÷ాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించిన వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా ఇప్పటికే 50 కోట్లు ఖర్చు చేశామని, ఇంకా 50 కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు రైతులకు కావాల్సిన యంత్రాలు మార్కెట్ ధరలకే లభించేలా, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ నేరుగా రైతులకు చేరేలా నిబంధనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పట్టించుకోని కేంద్ర ప్రాయోజిత పథకాలను తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలనుసారం ఒకొక్కటిగా పునరుద్ధరిస్తోందని, అందులో భాగంగా ఈ సంవత్సరం వివిధ పథకాల క్రింద ఇప్పటికే రూ.500 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. కేంద్రం నుంచి వచ్చే ప్రతి పైసను పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని, కేంద్రం నుంచి వచ్చే ఒక్క పైసా కూడా వృథాగా తిరిగి వెళ్లకూడదని అధికారులకు సూచించారు. చ్చే ఖరీఫ్ నాటికి పెద్దమొత్తంలో యూరియా బఫర్ స్టాక్‌లను నిల్వలో ఉంచుకోవాలని, భవిష్యత్తులో యూరియా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, రైల్వే రేక్ పాయింట్లను కూడా ఎరువుల పంపిణీకి తగ్గట్లుగా ఉండేలా, మరికొన్ని రైల్వే రేక్ పాయింట్లను అదనంగా ఏర్పాటు చేసేవిధంగా రైల్వే అధికారులను కోరాలని సూచించారు. ÷ాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సన్నాలకు బోనస్ ఇస్తున్నందున, పంటకాలనికి అనుగుణంగా వ్యవసాయశాఖ ద్వారా సన్న వడ్లలో మేలైన వంగడాలను సూచించాలని, రైతులు అట్టి రకాలను ఉత్పత్తి చేసి మంచిధర పొందేటట్లు చూడాలని అన్నారు.

ధికశాతం ఖచ్చితత్వంతో శాటిలైట్ మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని, ఈ నెలాఖరు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంటల శాటిలైట్ మ్యాపింగ్ డేటా రావాలని అధికారులను ఆదేశించారు. 3 సంవత్సరాల పంటల శాటిలైట్ మ్యాపింగ్ తో డేటా అందించాలని, డేటా ÷నైలైజ్ చేసేముందు ఒకసారి అధికారులతో ఫీల్డ్ వెరిఫికేషన్ చేయించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని శాఖల డిపాజిట్లు ప్రైవేట్ కమర్షియల్ బ్యాంకులలో కాకుండా కో-ఆపరేటివ్ మరియు అర్బన్ కోఆపరేటీవ్ బ్యాంకులలో చేసేలా చూడాలని అధికారులకు సూచించారు.

# రాష్ట్రంలో 50శాతం పచ్చదనం



అమరావతి:రాష్ట్రాన్ని 50 శాతం పచ్చదనంతో నింపే గ్రీన్ కవర్ ప్రాజెక్టులో అన్ని శాఖలు త్రికరణ శుద్ధిగా భాగస్వామ్యం తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు ఉగాదిలోపు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఉగాది నుంచి గ్రీన్ కవర్ యాక్షన్ ప్లాన్ అమలు కావాలని ఆదేశించారు. పరిశ్రమల శాఖ.. కాలుష్యాన్ని నియంత్రించే మొక్కలు నాటేందుకు, తీర ప్రాంతాల్లో పెనుగాలులు, ఉప్పు నీటిని తట్టుకునే మొక్కల పెంపకానికి సిద్ధం కావాలని నిర్దేశం చేశారు. గ్రీన్ కవర్, గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టుల్లో స్వజాతి వృక్ష జాతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత వర్గాలకు సూచనలు చేశారు. మంగళవారం వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయంలో అటవీశాఖతో పాటు వివిధ శాఖల అధిపతులు, ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుపై చర్చించారు. ప్రాజెక్టు ప్రణాళికలు, నిధుల కేటాయింపు తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపు ప్రాజెక్టుకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.. రాష్ట్రం మొత్తం భూ భాగంలో 2047 నాటికి 50 శాతం పచ్చదనంతో నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకోసం 32.60 లక్షల ఎకరాల్లో మొక్కలు నాటాల్సి ఉంది. ఈ లక్ష్యంలో భాగంగా 2030 నాటికి 37 శాతం పచ్చదనం నింపాల్సి ఉందన్నారు.. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో 30 శాతం గ్రీనరి ఉండగా.., వచ్చే నాలుగేళ్లలో మరో 7 శాతం గ్రీనరీ పెంచాల్సి ఉంది. అందుకోసం 9 లక్షల హెక్టార్లలో చెట్లను నాటాలని పిలుపునిచ్చారు.. ఈ యజ్ఞంలో అన్ని శాఖలు తమ వంతు భాగస్వామ్యం పోషించాల్సి ఉంది. అందులో ఉద్యానవన శాఖ 12 శాతం మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాల్సి ఉంది.. ప్రతి మొక్కా పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడాలి.. వీటితోపాటు అటవీ, పర్యావరణ శాఖలు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలు, నీటిపారుదల శాఖ, పాఠశాల విద్యాశాఖ, రోడ్లు భవనాల శాఖ, పరిశ్రమల శాఖ, వ్యవసాయ శాఖ, కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న రైల్వే తదితర శాఖలు తమ తమ పరిధిలో లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకువెళ్లాల్సి ఉందన్నారు జాతీయ రహదారులకి ఇరువైపులా మొక్కలు నాటే సంప్రదాయం ఉంది.. దీన్ని రాష్ట్ర పరిధిలోని రహదారుల నిర్మాణంలోనూ అమలు చేయాలి అన్నారు పవన్.. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టు కూడా గ్రీన్ కవర్ పెంపునకు దోహదపడుతుంది.. 970 ఎకరాల తీర ప్రాంతం వెంబడి 40 శాతం అటవీ శాఖ పరిధిలో ఉండగా, మిగిలిన భూభాగంలో ప్రాజెక్టుని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరం అయిన ప్రణాళికలు ఆయా శాఖలు సిద్ధం చేయాలి. తీర ప్రాంతం వెంబడి ఉన్న ప్రాంతంలో అక్కడ వాతావరణ పరిస్థితులకు తట్టుకునే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలి. పారిశ్రామిక కారిడార్లలో కాలుష్య నియంత్రణకు తోడ్పడే మొక్కలను పెంచాలి. రైతుల భూముల్లో వారికి దీర్ఘకాలిక ప్రయోజనాలు కల్పించే పండ్ల రకాల మొక్కలు పెంచాలి. కాలువగట్లు, చెరువుల గట్ల వెంబడి కూడా పండ్ల మొక్కలు నాటాలి. మనం నాటే ప్రతి మొక్క పర్యావరణానికి, ప్రజలకు ఉపయోగపడే స్వజాతి మొక్కలు ఉండేలా చూసుకోవాలి. అందుకు సంబంధించి శాఖల వారీ యాక్షన్ ఎ÷-లాన్ అవసరం అన్నారు.. నిర్దేశిత సమయంలో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంపై ప్రణాళికలు సిద్ధం చేయండి. బ్జడెట్ కేటాయింపులు ముఖ్యమంత్రి తో చర్చిస్తాం.. లక్ష్యాలకు అనుగుణంగా కార్యచరణ సిద్ధం చేసే బాధ్యతను యంత్రాంగం నిబద్ధతతో ముందుకు తీసుకువెళ్లాలి.. అన్ని సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఫిబ్రవరి 5వ తేదీన జరిగే తదుపరి సమావేశానికి పూర్తి స్థాయి ప్రణాళికలతో రావాలని అన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

# సిట్టు..లట్టు..పొట్టుకు భయపడం



హైదరాబాద్: కేసులు, అరెస్టులు మాకు కొత్త కాదని.. ఎన్ని కేసులు పెట్టినా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సిట్టు, లట్టు, పొట్టుకు మేం భయపడమని.. సిట్ ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వెళ్తానని స్పష్టం చేశారు. మంగళవారం

ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నాపై నిరాధార ఆరోపణలు చేశారని.. విచారణ పేరుతో సమయం వృథా చేశారని అన్నారు. నోటీసులు వస్తే పారిపోమని.. ఎన్ని విచారణలు అయినా ఎదుర్కొంటామన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం సమైక్య రాష్ట్రంలో ఎన్నో కేసులు ఎదుర్కొన్నామని చెప్పారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే కేసులు పెడుతున్నారని.. కేసులు, అరెస్టులు మాకు కొత్తేమి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాలకు నిలయంగా మారిందని.. మంత్రుల మధ్య వాటాల పంచాయతీ నడుస్తోందని ఆరోపించారు.

సీఎం రేవంత్ రెడ్డి బావమరిది సింగరేణిలో వేల కోట్ల రూపాయల కుంభకోణానికి తెరతీశాడని.. ఈ స్కామ్‌ను బట్టబయలు చేసినందుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు ఇచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బొగ్గు స్కాంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తనను అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారు.. ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని సవాల్ విసిరారు. దమ్ముంటే నన్ను విచారణ చేసినప్పుడు తీసిన వీడియో బైట పెట్టాలని.. అంతే కానీ చిల్లర లీకులు ఇవ్వొద్దని అన్నారు. ఇది లీకుల ప్రభుత్వం, స్కాముల ప్రభుత్వమని విమర్శలు గుప్పించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు ముందే ఉన్నాయన్నారు. ఇదిలావుంటే ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మంత్రి హరీష్ రావు విచారణ ముగిసింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దాదాపు 7 గంటల పాటు సిట్ అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. హరీష్ రావు స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. విచారణ ముగిసిన తర్వాత జూబ్లీహిల్స్ పీఎస్ నుంచి నేరుగా ఆయన తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరు కావాలని సోమవారం హరీష్ రావుకు సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. సిట్ నోటీసుల మేరకు మంగళవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లోని సిట్ కార్యాలయంలో ఆయన విచారణకు హాజరయ్యారు. సిట్ చీఫ్ సజ్జనార్ నేతృత్వంలో దాదాపు ఏడు గంటల పాటు అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మీ పాత్ర ఏంటి..? ఎవరెవరి ఫోన్లు ట్యాప్ చేయించారని సిట్ ఆయనను ప్రశ్నించినట్లు సమాచారం. సిద్దిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలోనే హరీశ్ రావును సిట్ విచారిస్తున్నట్టు తెలిసింది. చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హరీశ్ రావు అనుచరులను పంజాగుట్ట పోలీసులు గతంలోనే అరెస్ట్ చేశారు. సిట్ కూడా వారి స్టేట్‌మెంట్లు రికార్డ్ చేసినట్టు తెలిసింది. ఐ న్యూస్ మాజీ ఎండీ శ్రవణ్ రావుతో కలిసి హరీశ్ రావు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్టు సిట్ ఆధారాలు సేకరించింది. ఈ క్రమంలోనే హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసింది. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడైన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సహా నిందితులైన మాజీ పోలీస్ అధికారుల వాంగ్మూలాలు, టెలికం సర్వీస్ ప్రొవైడర్ల నుంచి అందిన 618 నంబర్లకు చెందిన ఫోన్ ట్యాపింగ్ లిస్ట్ ఆధారంగా సిట్ దర్యాప్తు చేస్తున్నది. ఈ కేసులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, జైపాల్ యాదవ్‌ను ఇప్పటికే విచారించింది. వాళ్ల నియోజకవర్గాల్లో ప్రత్యర్థులు సహా వ్యాపారవేత్తల ఫోన్ ట్యాపింగ్ వివరాలు సేకరించింది.

# దావోస్‌లో బిజీగా సిఎం చంద్రబాబు

దావోస్: ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటనలో భాగంగా రెండో రోజు పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఏపీకి కావాల్సిన పెట్టుబడులపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. పెట్టుబడుల సాధన, ఏపీ బ్రాండింగ్, రాష్ట్రంలోని వనరులను వివరించేలా ప్రపంచ ఆర్థిక సదస్సుకు ముఖ్యమంత్రి బృందం హాజరైంది. వివిధ జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. ఏపీలో అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలను తెలుసుకునేందుకు పలువురు పారిశ్రామిక వేత్తలు ఆసక్తికనబరిచారు. గూగుల్ ఏఐ డేటా సెంటర్, గ్రీన్ అమ్మోనియా ఎ÷-లాంట్ వంటి పెట్టుబడులతో ప్రపంచ ఆర్థిక సదస్సులో విశాఖపట్నం, కాకినాడ చర్చనీయాంశంగా మారాయి. వివిధ దేశాల్లో రంగాల వారీగా అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలను సీఎం చంద్రబాబు అధ్యయనం చేస్తున్నారు. ఏపీలో అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు, తెచ్చిన పాలసీలను పారిశ్రామిక వేత్తలకు సీఎం వివరించారు. 1998 నుంచి చంద్రబాబు దావోస్‌కు వస్తున్న విషయాన్ని పలువురు పారిశ్రామిక వేత్తలు ప్రస్తావించారు. దావోస్ మ్యాన్ అంటూ సీఎం చంద్రబాబును తన సహచరులకు ఈరోస్ సీఈఓ కిషోర్ ఉల్లా పరిచయం చేశారు. గతేడాది దావోస్ పర్యటనతో ఏపీలో రూ. 2.36 లక్షల కోట్ల పెట్టుబడులు సాకారమయ్యాయనే అంశంపై భారతదేశం నుంచి వచ్చిన వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులతో చర్చించారు. వివిధ రంగాల్లోని 20 ప్రాజెక్టుల ద్వారా సుమారు రూ. 2.36 లక్షల కోట్ల పెట్టుబడులను గతేడాది కూటమి ప్రభుత్వం రాబట్టిందని సీఎం గుర్తుచేశారు. ఐటీ రంగంలో దాదాపు రూ. 1.36 లక్షల కోట్లు, స్టీల్ రంగంలో సుమారు రూ. 62 వేల కోట్లు వచ్చాయని స్పష్టం చేశారు. ఇంధన రంగంలో దాదాపు రూ.23 వేల కోట్లు, ఎలక్ట్రానిక్స్ రంగంలో సుమారు రూ. 9 వేల కోట్లు వచ్చాయని తెలిపారు. డిఫెన్స్-ఎయిరో స్పేస్ రంగంలో రూ.2 వేల కోట్లు, ఇన్ఫ్రా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రూ. 4 వేల కోట్లు వచ్చాయని వెల్లడించారు. ఏపీలో వివిధ సంస్థలు ఇప్పటికే మొదలుపెట్టిన ప్రాజెక్టులను మరింత విస్తరించేలా పలువురు పారిశ్రామిక వేత్తలతో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సంప్రదింపులు జరుపుతున్నారు. గూగుల్, ఐబీఎం వంటి కీలక సంస్థలకు చెందిన ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. అమరావతిలో క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఐబీఎం ప్రతినిధులకు సీఎం ప్రతిపాదించారు. ఐబీఎం భాగస్వామ్యంతో అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు చేసేలా ఇప్పటికే ఏపీ ఒప్పందం చేసుకుందని ప్రస్తావించారు. ఏపీలో 10 లక్షల మందికి ఏఐ, క్వాంటం, సైబర్ సెక్యూర్టీపై నైపుణ్య శిక్షణ ఇవ్వాలని ఐబీఎం ప్రతినిధులను ముఖ్యమంత్రి కోరారు.రాష్ట్రానికి పెట్టుబడుల సాధనలో మంత్రి నారా లోకేశ్ కీలకంగా వ్యవహరించారు. రాష్ట్రంలో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేలా ఆర్ఎంజెడ్ గ్రూప్ ప్రతినిధులతో లోకేశ్ సంప్రదింపులు జరపగా ఆర్ఎంజెడ్ గ్రూప్ అంగీకరించింది. విశాఖపట్నం, రాయలసీమ ప్రాంతాల్లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టనుంది ఆర్ఎంజెడ్ గ్రూప్. జీసీసీలు, హైపర్ స్కేల్ డేటా సెంటర్, ఇండస్ట్రియల్, లాజిస్టిక్ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది ఆర్ఎంజెడ్ గ్రూప్. ఏపీలో పర్యటించేందుకు, పరిశ్రమలు స్థాపించేందుకు మరికొన్ని అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపించాయి. నేషన్ ఫస్ట్ అనే స్ఫూర్తితో పని చేస్తామని దావోస్‌లో ఇండియా లాంజ్ ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రకటించారు.

# ఎపిలో లక్షకోట్ల ప్రాజెక్ట్

అమరావతి:ఆంధ్రప్రదేశ్‌లో రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో లక్ష ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆర్ఎంజడ్ సంస్థ ముందుకు వచ్చింది. ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో ఆర్ఎంజడ్ సంస్థ ఏపీలో మరో భారీ పెట్టుబడి పెట్టనుంది. మంగళవారం దావోస్‌లో ఆర్ఎంజడ్ ఛైర్మన్ మనోజ్ మెండాతో మంత్రి లోకేశ్ జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి. ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షించడం, విశాఖనగరంలో జీసీసీ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా విశాఖపట్నం కాపులుప్పాడ ఫేజ్-1 ఐటీ పార్క్‌లో సుమారు 50 ఎకరాల్లో 10 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉఅఅ పార్క్‌ను అభివృద్ధి చేయడానికి ఆర్ఎంజడ్ సంస్థ అంగీకరించింది. దావోస్‌లో జరిగిన 2026 వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశంలో మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఆర్ఎంజడ్ ఛైర్మన్ మనోజ్ ఈ వ్యూహాత్మక పెట్టుబడి భాగస్వామ్యాన్ని ప్రకటించారు. విశాఖపట్నం ప్రాంతంలో దశలవారీగా 1 గిగావాట్ వరకు సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు కూడా ఆ గ్రూప్ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. విశాఖపట్నం ప్రాంతంలో సుమారు 500 నుంచి 700 ఎకరాల భూమి అవసరం. ఈ ప్రాజెక్ట్ నెక్ట్స్ జెన్ డిజిటల్, ఏఐ వర్క్ లోడ్‌కు మద్దతు ఇస్తుందన్నారు. స్థిరత్వం, గ్రీన్ పవర్ ఇంటిగ్రేషన్‌కు ప్రాధాన్యత ఇస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. మరోవైపు రాయలసీమలో టేకులోడు వద్ద ఆర్ఎంజడ్ గ్రూప్ సుమారు 1,000 ఎకరాల్లో పారిశ్రామిక, లాజిస్టిక్స్ పార్క్‌ను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించింది.

## సింగరేణి అవినీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది సమాన వాటా



న్యూఢిల్లీ: సింగరేణి అవినీతిలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లది సమాన పాత్ర ఉందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సింగరేణిలోని నైని బ్లాక్ వివాదంపై సీబీఐ లేదంటే ఏదైనా సంస్థతో దర్యాప్తు జరపాలన్నారు. ఇది ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య జరిగిన గొడవల వలనే బయటకు వచ్చింది. మీడియాలో వచ్చిన తర్వాతే నైని బ్లాక్ టెండర్లు రద్దు చేశారు. అంతకు ముందు టెండర్లు ఎందుకు రద్దు చేయలేదో భట్టి బయట పెట్టాలని ఆయన అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై రామచంద్రరావు తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. నైని బ్లాక్ వ్యవహారంలో పారదర్శకత లేదు. సింగరేణి అవినీతిలో బీఆర్ఎస్ పాత్ర ఉంది. రాష్ట్రమంతా నైని కోల్ బ్లాక్ గురించి మాట్లాడుతున్నారు. సింగరేణిలో ఎప్పుడూ కూడా రాష్ట్ర ప్రభుత్వం వాటా అధికంగా ఉంటుంది. ప్రస్తుతం సింగరేణి లాభాల్లో ఉంది. నైని కోల్ బ్లాక్ అంశంతో సీఎం, డిప్యూటీ సీఎం మధ్య వివాదాలు బయటపడ్డాయి. మంత్రులు బంధువులకు కోల్ బ్లాక్ కేటాయించే ప్రయత్నం చేశారు. కిషన్ రెడ్డికి లేఖ రాసే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదు. బీఆర్ఎస్ సుద్ద పూసేమీ కాదు. నైని బ్లాక్‌లో ఎవరికి ఎంత ముట్టిందో చెప్పాలి. సింగరేణిలో కమిషన్ కింద కోట్లు సంపాదిస్తున్నారని రామచంద్రరావు తెలిపారు. కాంగ్రెస్ మంత్రుల మధ్య తగాదాలు అవుతున్నాయి. వారి వారి బంధువులకు కాంట్రాక్టులకు ఇవ్వడానికి పోటీ పడుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్‌లో ఆస్తుల పంచాయతీ నడుస్తోంది. హరీష్ రావుకు ఒకటే చెప్తున్నా.. సుద్దపూస మాటలు మాట్లాడొద్దు. రాష్ట్రాన్ని మొదట భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్.. దాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోంది. సింగరేణి ఉద్యోగులకు, ప్రజలకు బీఆర్ఎస్, కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి. స్టేట్ గవర్నమెంట్‌లో సిట్, ఇతర దర్యాప్తు సంస్థలు కూడా ఉన్నాయి. వాటితో కూడా విచారణ జరిపించాలి. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల అవినీతి, ప్రస్తుత రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై కూడా అవినీతి విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం మొత్తం రూ .లక్ష 30 వేల కోట్లు ఖర్చు చేశారు . కాళేశ్వరం ం÷ఓ గా మారిందని మేము కూడా చెప్పాం. ఫోన్ ట్యాపింగ్ కేసు రెండేళ్లుగా విచారణ జరుగుతోంది. ఈ కేసులో చాలా మంది అధికారులను అరెస్ట్ చేసినా.. రాజకీయ నాయకులను మాత్రం అరెస్ట్ చేయలేదు. ఇంకా ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ మాత్రమే చేస్తున్నారు. హరీష్ రావును సిట్ ఎందుకు పిలవలేదు. వారి ప్రభుత్వంలోనే ఫోన్ ట్యాపింగ్ చేశారు. సీబీఐని రాష్ట్రంలోకి రానివ్వమని బీఆర్ఎస్ గతంలో జీవో తెచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా ఆ జీవోను ఇంకా ఎత్తివేయలేదు. ఈడీకి ఎలాంటి అనుమతి అవసరం లేదు.. వాళ్ళు విచారణ చేయొచ్చని రామచంద్రరావు పేర్కొన్నారు. తెలంగాణలో సింగరేణి సంస్థను గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన సొంత ఆస్తిలా వాడుకుందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తోందని బీజేపీ నేత రామచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై స్పందిస్తూ, కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు 'షాడో బాక్సింగ్' చేస్తున్నాయని రామచందర్ రావు ఆరోపించారు. రెండేళ్ల నుంచి విచారణ జరుగుతున్నా, కేవలం అధికారులనే అరెస్ట్ చేస్తూ రాజకీయ నాయకులను ఎందుకు కాపాడుతున్నారని ఆయన ప్రశ్నించారు.

మునుగోడు ఎన్నికల సమయంలో బీజేపీని ఓడించేందుకే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని, దీని వెనుక ఉన్న అసలైన సూత్రధారులను బయటకు తీసుకురావాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిపై కేంద్ర సంస్థలు ఎందుకు వేగంగా స్పందించడం లేదన్న ప్రశ్నకు ఆయన సాంకేతిక కారణాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలకు సహకరించకపోవడం వల్లే విచారణలో జాప్యం జరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లుగా, పశ్చిమ బెంగాల్ తర్వాత తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 'డబుల్ ఇంజన్ సర్కార్' ఉంటేనే అభివృద్ధి సాధ్యమని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. పార్టీలో ఎటువంటి విబేధాలు లేవని, 'టీమ్ బీజేపీ తెలంగాణ'గా తామంతా ఐక్యంగా ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు.

## కొండగట్టుకు భారీగా భక్తుల రాక

జగిత్యాల: జగిత్యాల జిల్లాలోని కొండగట్టు అంజన్న క్షేత్రం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. మంగళవారం కావడంతో ఆంజనేయుడిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ప్రతి మంగళవారం ఇక్కడికి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు. అలాగే మేడారం జాతర సమీపిస్తున్న నేపథ్యంలో తాకిడి పెరిగింది. వివిధ జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తుల రద్దీతో ఘాట్ రోడ్డుపై వాహనాలు కాసేపు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌ను పోలీసులు క్రమబద్ధీకరించారు. ఆలయంలో ఏర్పాట్లను ఈవో శ్రీకాంతరావు పరిశీలించారు.

వేగుచుక్క

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి.





## 'దిశా' సమావేశంలో ఎం.పీ ధర్మపురి అర్వింద్.

## పాల్గొన్న ఆర్మూర్, అర్బన్ ఎమ్మెల్యేలు, కలెక్టర్.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జనవరి 20 :**

ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువు లోపు పూర్తి చేయించేందుకు అధికారులు చొరవ చూపాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, పనుల ప్రగతిపై సమావేశంలో చర్చించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో జిల్లాలో వివిధ పథకాల కింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు చొరవ చూపాలన్నారు. ఎం.పీ లాడ్స్ నిధులను మంజూరు చేసేందుకు పలువురు కమీషన్ లు డిమాండ్ చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని, ఈ ధోరణిని మార్చుకోవాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో ఎనలేని తాత్సారం జరుగుతోందని, అమృత్ పథకం కింద భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పనులు ఏళ్ళ తరబడి కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఈ పథకం పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఆర్.ఓ.బీ, ఆర్.యూ.బీ పనులను త్వరితగతిన జరిపించాలని, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారుల సంస్థ తదితర శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న రోడ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయించాలన్నారు.

పీ.ఎం విశ్వకర్మ పథకం కింద అర్హులైన వారందరూ లబ్ది పొందేలా చర్యలు తీసుకోవాలని, ఈ పథకం అమలులో ద్వితీయ స్థానంలో ఉన్న నిజామాబాద్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపాలని సూచించారు.

కాగా, ఇటీవల ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వల్ల పంట పొలాల్లో ఇసుక మేటలు చేరుకొని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని దిశా కమిటీ సభ్యులు కోరగా, సీ.జీ.జీ ఆధ్వర్యంలో ఇసుక తొలగింపు ప్రక్రియను త్వరలోనే జరిపిస్తామని, తద్వారా రైతులకు తోడ్పాటును అందించడమే కాకుండా జిల్లా యంత్రాంగానికి నిధులు కూడా సమకూరుతాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఇదిలాఉండగా, ఆయా అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుండి మంజూరీలు లభించిన నేపథ్యంలో నిర్మాణ పనులు జరిపించే విషయంలో జాప్యం జరగకుండా సకాలంలో పనులు పూర్తయ్యేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. ఎక్కడైనా స్థల సమస్య నెలకొని ఉంటే తమ దృష్టికి తేవాలని అన్నారు. ఇప్పటికే పలుచోట్ల ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణాల కోసం స్థలాలను కూడా కేటాయించడం జరిగిందని, నిధులు అందుబాటులో ఉన్నందున వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని డీఎంహెచవతీతీచను ఆదేశించారు. కాగా, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన వారు లబ్ది పొందేలా జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక చొరవ చూపుతున్నామని, ఫలితంగా 851 మందికి మంజూరీలు కూడా లభించాయని కలెక్టర్ తెలిపారు. ఈ పథకం గురించి సామాజిక, ప్రసార మాదమాల ద్వారా గ్రామ గ్రామాన మరింత విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేలా పంచాయతీ కార్యదర్శులు మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరు చొరవ చూపాలన్నారు. బాధిత కుటుంబాలకు ఒకే విడతలో 20వేల రూపాయలు వారి ఖాతాలలో నేరుగా జమ అవుతాయని, కుటుంబ పోషణ చూసే వ్యక్తిని కోల్పోయిన కుటుంబాలకు ఇది ఎంతో ఆదరువును అందిస్తుందని అన్నారు.

**అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ,** నిజామాబాద్ నగర పాలక సంస్థకు చెందిన తిలక్ గార్డెన్
వాణిజ్య సముదాయాలలో బినామీలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారని,

కార్పొరేషన్ కు నామమాత్రపు అద్దె సైతం సంవత్సరాల తరబడి చెల్లించడం లేదని, మడిగెలను సబ్ లీజ్ కు ఇచ్చి వేలాది రూపాయలు తీసుకుంటున్నారని అన్నారు. దీనిపై నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ వివరణ ఇస్తూ, ఈ అంశంపై సమగ్ర పరిశీలన జరిపామని, నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని, అద్దె పెంపు, లీజు రద్దు ప్రతిపాదనలు కూడా పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. కాగా, ఫులాంగ్ వాగు నిర్వహణ గురించి ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని, ఎక్కడి కక్కడ కబ్జాలు జరుగుతున్నాయని సభ్యులు సమావే శంలో ప్రస్తావించారు. కబ్జాదారులపై రెవెన్యూ అధికా రులకు ఫిర్యాదు చేసి, ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయిం చాలని ఎం.పీ అర్వింద్ ఇరిగేషన్ అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, దిశా కమిటీ ఆశన్న, లింగం, విజయ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు "సత్యశోధక్" విద్యార్థి.



**వేగుచుక్క న్యూస్, సిరికొండ:**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 69వ తెలంగాణ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎంపిక అయ్యారు. ఈ నెల 21 నుండి 23 వరకు కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జరగనున్న రాష్ట్రస్థాయి జూనియర్ (అండర్ 17) సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల కె. రోహిత్ ఎంపికయ్యారు. ఈ నెల 5న తొర్లికొండ లో జరిగిన జిల్లాస్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన కె. రోహిత్ ను మంగళవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అభినందించారు. ఈ సందర్భంగా ఆర్ నర్సయ్య మాట్లాడుతూ, చదువుతో పాటు విద్యార్థులు క్రీడల పైన ఆసక్తిని పెంచుకోవాలని, నిరంతర అబ్యాసం వలన క్రీడా నైపుణ్యాలు మెరుగుపడతాయన్నారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరచలన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయులు అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## 28న శ్రీహరికోట సందర్శనకు విద్యార్థినులు.

**- జిల్లా విద్యాశాఖ అధికారి రాజు వెల్లడి.**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి:**



శ్రీహరికోట సందర్శనకు ఈ నెల 28 న 50 మంది విద్యార్థినులు వెళ్లనున్నట్టు జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రోత్సాహంతో జిల్లాలోని పదవ తరగతి చదువుతున్న 50 మంది బాలికలను అక్టోబర్ నెలలో పరీక్ష నిర్వహించి ఎంపిక చేయడం జరిగిందన్నారు. నెల్లూరు జిల్ల, శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ రీసెర్చ్ సెంటర్ పర్యటన కొరకు ఈనెల 28 తేదీన వెళ్తారని, వీరితోపాటు 30 మంది ఉపాధ్యాయులను విద్యార్థులతో పాటు పర్యటనకు పంపించబడుతుం దన్నారు. ఈ పర్యటనకు అవకాశం కల్పించిన స్పేస్ సెంటర్ డైరెక్టర్ సతీష్ ధావన్ కు జిల్లా విద్యాశాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులకు కావలసిన రవాణా, భోజన వసతులు ఉచితంగా కల్పిస్తున్నామని అన్నారు. ఈ నెల 29వ తేదీన ఇస్రో సంస్థలోని లాంచింగ్ పాడు ఇతర విభాగాలను సందర్శించి, తిరిగి 30వ తేదీన కామారెడ్డికి చేరుకోవడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనకు జిల్లా సైన్స్ అధికారి శ్రియం సిద్ధిరాంరెడ్డి బాధ్యత వహిస్తారనీ వివరించారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత.

**- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క**






**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి:**

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, సెల్ ఫోన్ అవసరం మాత్రమే కానీ ప్రాణాలు కాపాడే హెల్మెట్ తప్పని సరి అని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. అరైవ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో హెల్మెట్ నమూనాను రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క నూతన హెల్మెట్ నమూనాను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర లతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కొత్త హెల్మెట్ నమూనా భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండటంతో పాటు, సౌకర్యవంతంగా, తేలికగా రూపొందించబడిందని తెలిపారు. యువతతో పాటు అన్ని వయస్సుల వారు హెల్మెట్?ను నిత్యం వినియోగించేలా అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం తగ్గించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని, అందులో భాగంగానే అరైవ్, అలైవ్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో భద్రతా స్పృహను పెంచుతున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు,ద

విద్యాసంస్థలు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రవాణా శాఖ ప్రతినిధులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసు

తిరువనంతపురం: శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసుపై విచారణ జరుపుతున్న ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. ఇటీవల సుప్రీం కూడా ఈ ఏసుపై సీరియస్గా దృష్టి సారించింది. ఈ కేసు విచారణలో భాగంగా మంగళవారం మూడు రాష్ట్రాల్లోని 21 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేరళ, కర్ణాటక, తమిళనాడులలో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి, ట్రావన్కోర్ దేవశ్వం బోర్డు మాజీ అధ్యక్షుడు పద్మకుమార్లకు సంబంధం ఉన్న ప్రాంతాల్లోను, వారి సన్నిహితులకు సంబంధించిన ఇళ్లల్లోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు ఈ కేసుపై కేరళ హైకోర్టు పర్యవేక్షణలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం కూడా దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మరింత క్షుణ్ణంగా దర్యాప్తు చేపట్టడానికి బంగారు తాపడాల పునరుద్ధరణ పనుల్లో భాగమైన ఇతర అధికారులను కూడా విచారిస్తున్నట్లు తెలిపారు.



## ఇందూరు "అభివృద్దే" తన లక్ష్యం.

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ.

### నగరంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

ఇందూరు అర్బన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 16, 17, 37, 38, 39, 21, 44, 46 వ డివిజన్లో పరిధిలో నీ పలు ప్రాంతల్లో టియుఎఫచవతీతీచడి నిధుల కింద డివిజన్ కు కోటి రూపాయలు చొప్పున అభివృద్ధి పనులకు అర్బన్ ఎమ్మెల్యే భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్బన్ నియోజకవర్గంలో ప్రతి డివిజన్లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి అర్బన్ నియోజకవర్గం ప్రజలు మద్దతు పలికి, బిజెపి పార్టీని మెజార్టీ స్థానాల్లో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమాలలో పబ్లిక్ హెల్త్ డిఇ, ఇంచార్జ్ మున్సిపల్ అధికారి నగేష్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఏఇ లు శివకృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీలోకి భారీగా చేరికలు.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

నగరంలో వివిధ పార్టీ లకు చెందిన నాయకులు కార్యకర్తలు బీజేపీ పార్టీలో క్యూ కడుతున్నారు. ప్రధాని మోడీ విధానాలకు ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నారు. నగరంలోని 28 వ డివిజన్ గాజుల్ పేట్ బీఆరచవతీతీచస్ ఇంచార్జ్, శంబుని గుడి మాజీ చైర్మన్ మల్కాయి మహేందర్ తన అనుచరులతో కలిసి మంగళవారం బీజేపీ లో చేరారు. ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయన పార్టీ కండువాలు కప్పి మహేందర్ ను పార్టీ లోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు మరో 50 మంది బీజేపీలో చేరారు.

# 19వ లోకసభ కూడా బీజేపీదే.

### నూతన శకానికి నితిన్ నాయకత్వాన బీజేపి ఒక దిక్సూచిగా నిలవనుంది.

### నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్.




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడు నితిన్ సారధ్యంలో 19వ లోకసభ కూడా బీజేపీదేనని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎంపీ మాట్లాడారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో యూజీడీ పనుల్లో ఎలాంటి ప్రోగ్రెస్ లేదనీ, ప్రతీ దిశ సమావేశంలో చెప్పినా ఫలిత లేదన్నారు. కాంగ్రెస్ లో
పెద్ద నాయకులుఉన్నా లాభం సున్నా అని, ఎన్నిసార్లు విన్నవించినా సీఎంకు పట్టింపు లేదన్నారు. కలెక్టర్ హామీ ప్రకారం6, 7 నెలల్లో పూర్తి చేస్తారన్న ఆశ ఉందనీ అన్నారు.

**రైతులకు మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.**

అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, రేవంత్ సర్కార్ ఒకచెత్త కాగితం అని అన్నారు. ఎన్ హెచ్ యె నిధులను పక్కదారి పట్టించినకెసీఆర్ లాంటి దొంగను దేశ రాజకీయాలలో చూడలేదన్నారు.
ముస్లింలు వాస్తవాలు గ్రహించి కాంగ్రెస్, బీఅరెస్ లకు కాకుండా పనిచేసే వాడికి అవినీతి రహిత పాలన అందించే వారికి ఓటు వేయాలన్నారు. 70యేళ్ళలో ఏం చేసిందో ముస్లింలు కాంగ్రెస్ ను అడగండనీ అన్నారు. ఎంఐఎం ముస్లింలకు చేసింది శూన్యం అన్నారు.

**కాంగ్రెస్ కు రెండు సీట్లు రావు.** నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు రెండు సీట్లు కూడా రావని ఎంపీ అరవింద్ అన్నారు. అటు ఎంఐఎం, ఇటు బీజేపీ తప్ప కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ సారి ఇందూరు కార్పొరేషన్ పై బీజేపీ జెండా ఎగరడం ఖాయం అన్నారు. ఎన్నికలో మైనార్టీలకు కూడా బీజేపీ టికెట్లిస్తం అని అన్నారు. నిజామాబాదు ను ఇందూరుగా మార్చే పని ఇందూరు ప్రజల చేతుల్లో ఉందన్నారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో వారు నూటికి నూరు శాతం మార్చనున్నారనీ పేర్కొన్నారు. ఈ విలేఖర్ల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# గట్టిగానే ప్లాన్



విక్టరీ వెంకటేష్ హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. దీనికి 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం:47' అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. ఇందులో వెంకీ సరసన శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే రిలీజైన టైటిల్ అండ్ ఫస్ట్ లుక్ పోస్టర్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

వెంకటేష్–త్రివిక్రమ్ కాంబోలో 'ఆదర్శ కుటుంబం' సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి ఇండస్ట్రీ వర్గాలతోపాటు, సాధారణ ప్రేక్షకుల్లోనూ ఈ చిత్రంపై ఆసక్తి నెలకొంది. అయితే దాన్ని మరింత రెట్టింపు చేసేలా, ఈ చిత్రంలో మరో హీరో భాగం కాబోతున్నారని టాక్ వినిపిస్తోంది. అది మరెవరో కాదు, నారా రోహిత్ అని అంటున్నారు. సినిమాలో ఆయన నెగెటివ్ షేడ్స్ ఉన్న పోలీసాఫీసర్ పాత్రలో కనిపిస్తారని, ఇది కథలో చాలా కీలకమైన క్యారెక్టర్ అని సినీ వర్గాల్లో చెప్పుకుంటున్నారు. పాత్ర నచ్చడంతో నారావారబ్బాయి వెంటనే ఓకే చేశాడని, త్వరలోనే షూటింగ్ లో జాయిన్ కాబోతున్నారని నివేదికలు పేర్కొన్నాయి.

త్రివిక్రమ్ సినిమాలో హీరోతో పాటుగా మరో ప్రముఖ నటుడు కనిపిస్తూ ఉంటారు. 'S/oసత్యమూర్తి' మొదలుకుని, చాలా సినిమాలలో అలాంటి పాత్రలు ఉన్నాయి. 'సన్నాఫ్ సత్యమూర్తి'లో శ్రీవిష్ణు, 'అజ్ఞాతవాసి'లో ఆది పినిశెట్టి, అరవింద సమేత వీర రాఘవ' మూవీలో నవీన్ చంద్ర, 'అల వైకుంఠపురంలో' సుశాంత్, 'గుంటూరు కారం' సినిమాలో రాహుల్ రవీంద్రన్ నటించారు. ఇప్పుడు 'ఆదర్శ కుటుంబం' చిత్రంలో నారా రోహిత్ నటిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. నారా రోహిత్ కెరీర్ ప్రారంభం నుంచీ డిఫరెంట్ సబ్జెక్ట్స్ తో, వైవిధ్యమైన సినిమాలు చేస్తూ వస్తున్నారు. కొన్ని చిత్రాల్లో గెస్టు రోల్స్ కూడా చేశారు. కొన్నాళ్లపాటు గ్యాప్ తీసుకున్న ఆయన.. లాస్ట్ ఇయర్ భైరవం సినిమాతో కంబ్యాక్ ఇచ్చారు. సుందరకాండ అనే చిత్రంతో అలరించారు. అప్పట్లో పుష్ప 2 లో యాంటీ కాప్ రోల్ లో నటించే అవకాశం వస్తే, తాను రిజెక్ట్ చేసినట్లుగా రోహిత్ పలు సందర్భాల్లో చెప్పారు. కానీ ఇప్పుడు 'ఆదర్శ కుటుంబం' మూవీలో యాంటీ కాప్ క్యారెక్టర్ చేయడానికి ఒప్పుకున్నట్లు చెప్పుకుంటున్నారు. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి.

# రెండు సినిమాలు..



ఛార్మింగ్ స్టార్ శర్వా సంక్రాంతి బరిలో దిగి 'నారీ నారీ నడుమ మురారి' సినిమాతో చక్కని విజయాన్ని అందుకున్నాడు. సంక్రాంతి సీజన్ లో చివరిగా విడుదలైన సినిమా శర్వానంద్‌దే! దాంతో ఈ సినిమాకు తగినన్ని థియేటర్లు దొరకలేదు. ఉన్నవాటితోనే పండగ సీజన్ కాని చ్చేశాడు కానీ ఇప్పుడీ సినిమాకు థియేటర్లను పెంచడానికి పంపిణీ దారులు ఆసక్తి చూపుతున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే... 'నారీ నారీ నడుమ మురారి' సినిమా విడుదలకు ముందు శర్వా, అతని చిత్ర నిర్మాతలు తీసుకున్న నిర్ణయం సరైనదని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఎందుకంటే... ఈ సినిమా విడుదలలో జాప్యం జరగడంతో శర్వా నటించిన మరో సినిమా 'బైకర్'ను నిజానికి డిసెంబర్ 6న విడుదల చేయాలని అనుకున్నారు. అదే సమయానికి బాలకృష్ణ 'అఖండ 2' రావాల్సి ఉండటంతో దానిని వాయిదా వేశారు. దాంతో జనవరిలో 'బైకర్' విడుదల అవుతుందని అంతా అనుకున్నారు. కానీ 'బైకర్' సినిమాను పక్కన పెట్టి... సంక్రాంతి కానుకగా 'నారీ నారీ నడుమ మురారి'ని జనం ముందుకు తీసుకొచ్చారు. ఈ సినిమా మంచి విజయం సాధించింది. ఈ సక్సెస్ ఫలితం ఖచ్చితంగా 'బైకర్' బిజినెస్ మీద పడే ఆస్కారం ఉంటుంది. ఓ పాజిటివ్ మూడ్ లో 'బైకర్'ను జనం ఇప్పుడు చూస్తారు. సో... ఈ యేడాది శర్వానంద్ నుండి రాబోతున్న రెండో సినిమా 'బైకర్'.

ప్రస్తుతం శర్వా నటిస్తున్న 'భోగి' సినిమా సెట్స్ మీద ఉంది. సంపత్ నంది దర్శ కత్వంలో ప్రతిష్ఠాత్మకంగా ఈ చిత్రాన్ని కె.కె. రాధామోహన్ నిర్మిస్తున్నారు. హైదరాబాద్‌లో వేసిన భారీసెట్‌లో కీలక టాకీ పాట్ చిత్రీ కరణ ఇప్పుడు జరుగుతోంది. అనుపమా పరమేశ్వరన్, డింపుల్ హ యాతి హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమా 1960 ప్రాంతంలో ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర నేపథ్యంలో సాగే కథతో రూపు దిద్దుకుంటోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అంది స్తున్న ఈ సినిమా పాన్ ఇండియా మూవీగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల చేయాలనుకుంటున్నారు. ఈ సినిమా కూడా ఈ యేడాది ద్వితీయార్థంలో వస్తుంది. అంటే... ఈ యేడాది శర్వా నటించిన మూడు చిత్రాలు విడుదల కాబోతున్నాయి. 'భోగి' షూటింగ్ పూర్తి కాగానే శర్వానంద్... శ్రీను వైట్ల దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించే ఈ సినిమా వచ్చే యేడాది సంక్రాంతి కానుకగా వస్తుందని ఇప్పటికే శర్వానంద్ చెప్పాడు.

# తొలిసారి ఇలా!



ఇండస్ట్రీలో ఎలాంటి ఒడిదుడుకులు వచ్చినా తన క్రేజ్ ఏమాత్రం తగ్గనివ్వని అరుదైన హీరో మెగాస్టార్ చిరంజీవి . ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'మన శంకర వరప్రసాద్‌గారు' సినిమా థియేటర్లలో మంచి సందడిని కొనసాగిస్తూ చిరు మార్కెట్‌కు మరోసారి బలమైన బూస్ట్ ఇచ్చింది. వయసుతో సంబంధం లేకుండా కథ, పాత్ర, ప్రెజెన్స్‌తోనే బాక్సాఫీస్‌ను కదిలించే శక్తి తనకే సొంతమని ఆయన మరోసారి నిరూపించారు. ఈ ఊపుతోనే ఇప్పుడు ఆయన 158వ సినిమా పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. గతంలో 'వాల్తేరు వీరయ్య'తో భారీ కమర్షియల్ సక్సెస్ అందించిన దర్శకుడు బాబీ కొల్లితో మళ్లీ కలవడం వల్ల ఈ ప్రాజెక్ట్‌పై మెగా ఫ్యాన్స్‌లో ప్రత్యేక ఉత్సాహం నెలకొంది. ఈ కొత్త సినిమా రస్టిక్ మాస్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ చిత్రానికి సంబంధించిన కథాంశంపై ఇప్పటికే ఆసక్తికరమైన టాక్ వినిపిస్తోంది. ఇది పూర్తిగా యాక్షన్‌కి మాత్రమే పరిమితం కాకుండా, బలమైన సెంటిమెంట్, ఎమోషన్‌తో కూడిన కథగా ఉంటుందని, ముఖ్యంగా "కూతురు సెంటిమెంట్" ఈ కథలో కీలకంగా నిలుస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. తండ్రి,కూతురు మధ్య భావోద్వేగ బంధం, దానితో ముడిపడిన సంఘర్షణలు, యాక్షన్ ఎలిమెంట్స్ కలగలిపిన కథ చిరంజీవి ఇమేజ్‌కు కొత్త డైమెన్షన్ ఇవ్వనుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ కథలో మరో హైలైట్‌గా మలయాళ ఇండస్ట్రీ అగ్ర నటుడు మోహన్‌లాల్ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారన్న వార్త అభిమానులను మరింత ఉత్సాహపరుస్తోంది. కథలో ఆయన పాత్ర చాలా కీలకమై ఉంటుందని, చిరంజీవితో స్క్రీన్ షేరింగ్ బలమైన ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుందన్న టాక్ వినిపిస్తోంది. హీరోయిన్ల విషయంలో ఇంకా అధికారిక ప్రకటన రాకపోయినా, చిరంజీవికి కూతురిగా ఓ యంగ్ అప్‌కమింగ్ హీరోయిన్‌ను ఎంపిక చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే సమయంలో బాలీవుడ్ బ్యూటీ, మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ కీలక పాత్రలో నటించనున్నారన్న ప్రచారం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఆమె పాత్ర ఏ స్థాయిలో ఉంటుందన్నది సస్పెన్స్‌గా మారింది. చిరంజీవి కెరీర్లో సిస్టర్ సెంటిమెంట్‌తో సినిమాలు వచ్చినా కూతురు సెంటిమెంట్‌తో ఇప్పటివరకు మూవీ రాలేదు.

# ఎంట్రీ షురూ



టాలీవుడ్ ఇండస్ట్రీ కొత్తదనాన్ని కోరుకుంటుంది. రోజుకో కొత్త హీరో, హీరోయిన్ ఇండస్ట్రీకి పరిచయమవుతున్నారు. అలాగే వారితో పాటు స్టార్ హీరోల వారసులు కూడా ఎంట్రీ ఇస్తే కొత్త తరానికి కూడా ఫ్యాన్స్ సంఘాలు ఏర్పడతాయి. ఇక టాలీవుడ్ లో అందరూ ఎదురుచూస్తున్న వారసుల్లో గౌతమ్ ఘట్టమనేని ఒకడు. సూపర్ స్టార్ కృష్ణ మనవడిగా.. మహేష్ బాబు వారసుడిగా ఎప్పుడెప్పుడు గౌతమ్ ఎంట్రీ ఇస్తాడా.. ? అని అభిమానులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.

గౌతమ్ కన్నా ముందు సితారనే హీరోయిన్గా ఎంట్రీ ఇస్తుందేమో అనే అనుమానాలు కూడా లేకపోలేదు. దానికి మహేష్ క్లారిటీ ఇస్తూ వారసుడు వస్తున్నాడు అని హింట్ ఇచ్చేలా గౌతమ్ జిమ్ చేస్తున్న ఫోటోలను షేర్ చేశాడు. ప్రస్తుతం ఈ కుర్రాడు విదేశాల్లో యాక్టింగ్ కోర్స్ చేస్తున్నాడు.

ఇక గౌతమ్ ని టాలీవుడ్ కి పరిచయం చేయడానికి నిర్మాతలు క్యూలో ఉన్నారు. అశ్వినీదత్, అనిల్ సుంకర, దిల్ రాజు.. ఇలా చెప్పుకుంటూపోతే చాలాపేర్లు ఉన్నాయి. ప్రొడ్యూసర్స్ గురించి దిగులు లేదు అనుకుంటే.. అసలు వారసుడిని పరిచయం చేసే డైరెక్టర్ ఎవరు.. ? కృష్ణ లెగసీని మహేష్ బాబు కొనసాగిస్తున్నాడు. దాన్ని మూడోతరం వారసుడిగా గౌతమ్ ముందుకు తీసుకెళ్లాలి. అతని డెబ్యూ కూడా ఆ రేంజ్ లోనే ఉండాలి. అలా మొదటిసినిమాతోనే గౌతమ్ కి హిట్ ఇచ్చే దర్శకుడు ఎవరు.. ? ఇప్పుడు ఇదే ప్రశ్న అందరి మెదడులో రన్ అవుతుంది.

మహేష్ కొడుకుని పరిచయం చేసే డైరెక్టర్ అదృష్టవంతుడు అని చెప్పొచ్చు. కానీ, ఏదైనా అటు ఇటు జరిగితే మొదట ట్రోల్ అయ్యేది డైరెక్టరే. అందుకే మహేష్ స్టార్ డమ్ ని దృష్టిలో పెట్టుకొని, ఇంకోపక్క గౌతమ్ లుక్ కి, వయస్సుకి తగ్గ కథను ఎంచుకొని.. మంచి స్క్రీన్ ప్లే తో ప్రేక్షకులను ఆకట్టుకోవాలి. అలాంటి డైరెక్టర్ కోసం మహేష్ వెతుకుతున్నట్లు సమాచారం. ఆ డైరెక్టర్ దొరికిన వెంటనే వారసుడి ఎంట్రీ షురూ..

# టార్గెట్ చేస్తారు



అచ్చ తెలుగు హీరోయిన్ ఈషా రెబ్బా తన కెరీర్‌లో ఎదుర్కొన్న కష్టాలను అందరితో పంచుకుంది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో అడుగుపెట్టి 12 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ ఆమె సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తోంది. తన స్కిన్ కలర్ వల్ల ఎదురైన అవమానాల గురించి ఇటీవల ఆమె మాట్లాడింది. 'ఓం శాంతి శాంతి' సినిమా ప్రమోషన్స్ సందర్భంగా ఈషా వెల్లడించిన విషయాలు చర్చనీయాంశంగా మారాయి.

తన కెరీర్ ప్రారంభంలో ఒక ఫొటో షూట్ సమయంలో, ఒక స్టార్ డైరెక్టర్ తన శరీరాన్ని అంగుళం అంగుళం జూమ్ చేసి చూస్తూ... నీ మోచేతులు నల్లగా ఉన్నాయని, నీవు ఇంకా తెల్లగా ఉండాలని అన్నాడని... ఆ వ్యాఖ్యలు ఎంతో బాధించాయని చెప్పింది. ఆ మాటలు విన్న తర్వాత చాలా ఏడ్చానని, కొంచెం తెల్లగా పుట్టి ఉంటే బాగుండేది అనిపించిందని తెలిపింది.

తన తల్లి మరణించిన 12వ రోజునే షూటింగ్‌కు వెళ్లాల్సి వచ్చిందని... తల్లిదండ్రులు లేని ఆడపిల్లను ఇండస్ట్రీలో అందరూ టార్గెట్ చేస్తారని తెలిపింది. అంతేకాకుండా, సినిమాలలో అవకాశాలు రావాలంటే పార్టీలకు వెళ్లాలని, తెలుగు అమ్మాయి మాదిరి రిజర్వ్ గా ఉండకూడదని కొందరు సలహాలు ఇచ్చేవారని గుర్తు చేసుకుంది.

# హ్యాట్సాఫ్



బలమైన కంటెంట్ తో రూపొందిన చిన్న సినిమాలకు ఎప్పుడూ ప్రేక్షకాదరణ దక్కుతూ ఉంటుంది. 'దండోరా' చిత్రం ఈ కోవలోకే వస్తుంది. శివాజీ, బిందు మాధవి, నవదీప్, నందు, రవి కృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రమిది. సామాజిక అంశాలను స్పృశిస్తూ, కమర్షియల్ హంగులతో సహజత్వానికి దగ్గరగా ఉండేలా ఈ సోషల్ ఎమోషనల్ డ్రామాని రూపొందించారు. క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25న విడుదలైన ఈ సినిమా, విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఓటీటీలోనూ ఈ చిత్రానికి అనూహ్యమైన స్పందన లభిస్తోంది. తాజాగా ఈ చిత్రానికి యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రశంసలు దక్కాయి.

మంచి సినిమాలను సపోర్ట్ చేయడానికి ఎప్పుడూ ముందుండే మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్.. తనకు నచ్చిన సినిమాలను సోషల్ మీడియా వేదికగా అభినందిస్తుంటారు. ఈ క్రమంలో రీసెంట్‌గా ఆయన 'దండోరా' సినిమా చూశారు. ఎక్స్ (ట్విట్టర్)లో సినిమాపై తన అభిప్రాయాన్ని షేర్ చేసుకున్నారు. నటీనటుల పర్ఫార్మెన్స్‌లను అభినందిస్తూ పోస్ట్ పెట్టారు. కథ, కథనం, పాత్రల తీరు తెన్నులు, సాంకేతిక నిపుణుల పనితీరును మెచ్చుకున్నారు.

# గుడ్ న్యూస్



ప్రముఖ దర్శకుడు అట్లీ కుమార్, ఆయన అర్ధాంగి ప్రియ రెండోసారి తల్లిదండ్రులు కాబోతున్నారు. ఈ సంతోషకరమైన వార్తను వారు సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. తమ కుమారుడు మీర్‌తో కలిసి దిగిన అందమైన ఫ్యామిలీ ఫొటోషూట్ చిత్రాలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఈ ఫొటోలలో ప్రియ బేబీ బంప్‌తో కనిపించడం విశేషం.

"మా ఇంట్లోకి మరో కొత్త మెంబర్ రాబోతున్నారు. మీ అందరి ఆశీస్సులు, ప్రేమ మాకు కావాలి" అంటూ వారు తమ పోస్ట్?లో పేర్కొన్నారు. ఈ వార్త తెలిసిన వెంటనే నటీమణులు సమంత, కీర్తి సురేశ్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు, నెటిజన్లు అట్లీ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

చాలాకాలం ప్రేమించుకున్న అట్లీ, ప్రియ 2014లో వివాహ బంధంతో ఒక్కటయ్యారు. పెళ్లయిన ఎనిమిదేళ్ల తర్వాత, 2023 జనవరి 31న వీరికి తొలి సంతానంగా కుమారుడు మీర్ జన్మించాడు. ఇప్పుడు తమ కుటుంబంలోకి మరో చిన్నారి రాబోతున్నట్లు ప్రకటించి అందరినీ సంతోషంలో ముంచెత్తారు. ఇక, సినిమాల విషయానికొస్తే.. షారుఖ్ ఖాన్‌తో 'జవాన్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత అట్లీ తన తదుపరి చిత్రాన్ని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఉన్నాయి.